ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.05.2024 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ నియోజక వర్గాల్లో 6వ విడత పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 11 గంటలకు సుమారు 26 శాతం పోలింగ్ నమోదైంది.
2. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో పాటు అనేక మంది ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
3. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అతి పెద్ద సంబరాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
4. ఐపిఎల్ క్రికెట్ లో భాగంగా రేపు చెన్నైలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్‌జట్లు తలపడతాయి.

**POLLING:**

లోక్ సభ ఎన్నికల ఆరవ దశ పోలింగ్ ఈరోజు కొనసాగుతోంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 58 పార్లమెంట్ స్థానాలకు ఈ దశలో పోలింగ్ జరుగుతుంది. బీహార్ లో 8 స్థానాల్లో, హర్యాణాలోని మొత్తం 10 స్థానాల్లో, జమ్ము కశ్మీర్ లో ఒక చోట, ఝార్ఖండ్ లో 4 స్థానాల్లో, ఢిల్లీలోని మొత్తం 7 స్థానాల్లో, ఒడిస్సాలో 6, ఉత్తర్ ప్రదేశ్ లో 14, పశ్చిమ బెంగాల్లో 8 లోక్ సభ నియోజకవర్గాలో ఈ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఇది సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. దేశ ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్ పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని, ప్రతి ఒక్క ఓటు విలువైనదని సామాజిక మాధ్యమం ద్వారా చెప్పారు. ప్రత్యేకించి మహిళలు, యువత పోలింగ్ లో పాల్గొనాలని కోరారు.

ఈ దశలో మొత్తం 889 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా,  ఈ దశకు బీజేపీ నుంచి ప్రముఖ నేతలు ధర్మేంద్ర ప్రధాన్ , మేనకా గాంధీ , మనోహర్ లాల్ ఖట్టర్ , సంబిత్ పాత్ర , బన్సూరి స్వరాజ్, మనోజ్ తివారీ పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి దీపేందర్ సింగ్ హుడా , కుమారి సెల్జా, రాజ్ బబ్బర్, కన్హయ్య కుమార్, సమాజ్ వాదీ పార్టీ నుంచి ధర్మేంద్ర యాదవ్ , పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ బరిలో ఉన్నారు. ఒడిస్సాలో అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మూడవ దశలో 42 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. హర్యానా లోని కర్నాల్, ఉత్తర ప్రదేశ్ లోని గైన్స్ సరాయ్ శాసనసభ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్ సభ ఆరవ దశ పోలింగ్ కు మొత్తం 11 కోట్ల 13 లక్షల మంది ఓటర్లు అర్హులు కాగా మొత్తం లక్షా 14 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ఓటింగ్ సజావుగా జరిగేలా ఎన్నికల సంఘం విస్తృతం గా ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేశారు. వృద్ధులు, వికలాంగులతో సహా ప్రతి ఓటరు తమ ఓటును సులభంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు.

ఈ ఉదయం 11 గంటలకు సుమారు 26 శాతం పోలింగ్ నమోదైంది.
పశ్చిమ బెంగాల్ లో సుమారు 37 శాతం,
ఉత్తర ప్రదేశ్ 27 శాతం,
జార్ఖండ్ 28 శాతం,
బీహార్ 24 శాతం,
జమ్మూ, కాశ్మీర్ 23 శాతం,
ఢిల్లీలో 22 శాతం
హర్యానాలో 22 శాతం,
ఒడిస్సాలో 21 శాతం పోలింగ్ నమోదైంది. NSD

**PRESIDENT:**

రాజధాని ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ ఉదయం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఢిల్లీలోని వివిధ పోలింగ్ బూత్ లలో అనేక మంది ప్రముఖులు ఓటు వేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోనియా గాంధి, రాహుల్ గాంధి, ప్రియాంక గాంధి, కేంద్ర మంత్రులు డాక్టర్ ఎస్ జై శంకర్, హర్దీప్ సింగ్ పూరీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆప్ నాయకురాలు అతిశీ, భారత ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఉన్నారు. హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా, సిపిఐఎం నాయకురాలు బృందా కారత్, బిజెపి ఎంపి అభ్యర్థి మనోజ్ తివారీ, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఉదిత్ రాజ్ ఓటు వేశారు. ఎండ వేడిని లెక్క చేయకుండా ప్రజలు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఓటు బాధ్యతో పాటు ఒక శక్తి అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. న్యూఢిల్లీలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం విలేకరులతో ధన్కడ్ మాట్లాడుతూ... ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండగ ఎన్నికలని దీంట్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఓటర్లకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పారు.

**NSD**

## PM DD INTERVIEW

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అతి పెద్ద సంబరాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భవిష్యత్తు తరాలకు ప్రజాస్వామ్య విలువలను బోధించేందుకు ఎన్నికలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. డిడి న్యూస్ తో ప్రధానమంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం, రాజకీయ పార్టీలు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని అన్నారు. ప్రజలను కలుసుకునేందుకు ఎన్నికలు ఉపయోగపడతాయని మోదీ చెప్పారు.

NSD

**GOVERNER**

జార్ఖండ్ రాజధాని రాంచీలో తెలంగాణ ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తన  ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈరోజు తాను ఓటేసి ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నానని,  ప్రతి పౌరుడు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ట్వీట్ చేశారు.

**X**

**BIHAR POLLING:**

లోక్ సభ ఎన్నికల ఆరవ దశలో భాగంగా బీహార్ లోని 8 పార్లమెంట్ స్థానాలకు  పోలింగ్ జరుగుతోంది. వైశాలీ, గోపాల్ గంజ్, శివాన్, మహరాజ్ గంజ్, వాల్మీకి నగర్, శోహార్, పూర్వీ చంపారన్, పశ్చిమ చంపారన్ పార్లమెంట్ స్థానాలలోని గ్రామీణ పోలింగ్ బూత్ లలో మహిళలు, వృద్దులు పెద్ద ఎత్తున క్యూ లైన్లలో ఉన్నారు. ఎండ వేడి రాకముందే పోలింగ్ బూత్ లకు ఓటర్లు చేరుకున్నారు. వివిధ పోలింగ్ బూతులలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ఎన్నికల సంఘం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఎనిమిది పార్లమెంట్ స్థానాలకు మొత్తం 86 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు. మొత్తం ఒక కోటి 49 లక్షల మంది ఓటర్లు అర్హత కలిగి వున్నారు. వాల్మీకి నగర్, పూర్వీ చంపారన్, పశ్చిమ చంపారన్ స్థానాల పోలింగ్ కోసం భారత్, నేపాల్ సరిహద్దులను మూసివేశారు. గోపాల్ గంజ్, శీవాన్ పార్లమెంట్ పోలింగ్ కోసం ఉత్తర ప్రదేశ్ వైపు సరిహద్దును మూసివేశారు.

NSD

**CAMPAIGNING**

ఏడో, చివరి విడత లోక్‌సభ ఎన్నికల ప్రచారం  ముమ్మరంగా సాగుతోంది. ఈ దశలో జూన్  1వ తేదీన ఏడు రాష్ట్రాలు  ,  ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని    57 పార్లమెంటరీ నియోజకవర్గాల లో పోలింగ్ జరుగుతుంది. మొత్తం 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ విడత పోలింగ్ తో సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగుస్తుంది. బీహార్ లో ఈరోజంతా బిజెపి సీనియర్ నాయకుడు నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారంలో ఉంటారు. బక్సర్, రోహతాస్, పాట్నా జిల్లాల్లో మూడు

బహిరంగ సభలలో మోదీ పాల్గొంటారు. మరోపక్క వారణాసిలో జరిగే రోడ్ షో లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధి, అఖిలేశ్ యాదవ్ సతీమణి, సమాజ్ వాది పార్టీ నాయకురాలు డింపుల్ పాల్గొంటారు.

NSD

## IMD-WEATHER

ఉత్తర, ఈశాన్య ప్రాంతాలలో వేడి గాలులు ప్రభావం కొనసాగుతోంది. రెడ్, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన భారత వాతావరణ శాఖ రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చత్తీస్ గడ్, ఉత్తర ప్రదేశ్ లోని పశ్చిమ ప్రాంతం, మధ్యప్రదేశ్, గుజరాత్ లలో రాగల రెండు, మూడు రోజులలో వేడి గాలుల ప్రభావం ఉంటుందని చెప్పింది. రాజస్థాన్ లోని పహలోడిలో నిన్న గరిష్టంగా 49 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఇదిలా ఉండగా, బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ రాత్రికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. కేరళ, అండమాన్ నికోబార్ దీవులు, కొంకణ్, గోవా, విదర్భ ప్రాంతాలలో రాగల రెండు రోజులలో పెద్ద ఎత్తున వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. మధ్య బంగాళఖాతంలో రేపటి వరకు, ఉత్తర బంగాళఖాతంలో సోమవారం వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. సముద్రంలో చేపల వేటలో ఉన్న మత్స్యకారులు తీరానికి తిరిగి రావాలని కోరింది.

**NSD**

## INA PARADE:

కేరళలోని కానూరు జిల్లా ఎళిమల భారత నావికాదళ అకాడమీలో క్యాడెట్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఈ ఉదయం జరిగింది. ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ ఛీఫ్ మార్షల్ విఆర్ చౌదరీ పరేడ్ ను పర్యవేక్షించి శిక్షణలో ప్రతిభ కనబరిచిన క్యాడెట్లకు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్ ఛీఫ్ మార్షల్ విఆర్ చౌదరీ మాట్లాడుతూ... నూతన సాంకేతిక నైపుణ్యాలతో యుద్ధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని అన్నారు. ఒకప్పుడు యుద్ధ భూమిలో పెద్ద ఎత్తున బలగాల మోహరింపు జరిగేదని, ప్రస్తుతం వాటి స్థానంలో సాంకేతిక నైపుణ్యం చోటు

చేసుకుందని అన్నారు. ఈ అకాడమి ద్వారా 34 మంది మహిళలతో పాటు 216 మంది శిక్షణ పొందారు. వీరితో పాటు మిత్ర దేశాలకు చెందిన 10 మందికి శిక్షణ ఇచ్చారు.

**NSD**

## IPL CRICKET

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 36 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్‌స్ జట్టును ఓడించి ఫైనల్ లోకి ప్రవేశించింది. 176 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 139 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా, రేపు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే ఫైనల్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్‌జట్లు పోటీ పడతాయి.

NSD

## SIXTH PHASE OF LOK SABHA POLLING:

Voting is in progress for the sixth phase of Lok Sabha elections. 58 Parliamentary Constituencies spread over six States and two Union Territories are being covered in this phase. These include, 14 seats in Uttar Pradesh, all 10 in Haryana, 8 each in Bihar and West Bengal, all 7 seats in Delhi, six in Odisha, four in Jharkhand and one Parliamentary Constituency in Jammu and Kashmir. Voting started at 7 this morning and will conclude at 6 in the evening.

Prime Minister Narendra Modi has urged people to vote in large numbers. In a social media post, Mr Modi said that every vote counts and democracy thrives when its people are engaged and active in the electoral process. The Prime Minister especially urged women and youth voters to vote in large numbers.

A total of 889 candidates are in the fray in this phase. The prominent candidates whose fate will be decided in sixth phase include senior BJP leaders Dharmendra Pradhan, Maneka Gandhi, Manohar Lal Khattar, Sambit Patra, Bansuri Swaraj and Manoj Tiwari and Congress leaders

Deepender Singh Hooda, Kumari Selja, Raj Babbar and Kanhaiya Kumar as well as Samajwadi Party leader Dharmendra Yadav and PDP chief Mehbooba Mufti.

Polling is also underway for the third phase of Assembly Elections in Odisha for 42 Constituencies simultaneously. Assembly by-elections are also being held for the Karnal seat in Haryana and Gainsari constituency in Uttar Pradesh.

Over 11.13 crore voters are eligible to vote in the sixth phase of Lok Sabha polls across 1.14 lakh polling stations. Elaborate arrangements have been made by the Election Commission to ensure smooth and hassle-free voting. Our correspondent reports that the poll body has specially reminded voters in urban centres like Delhi, Gurgaon, and Faridabad to exercise their right to vote and break the trend of urban apathy.

**<><><>**

**ASHOK NARAIN::CR ELECTION POOL 25.05.2024**

**STATES-VOTER TURNOUT - 11 AM.**

**Nearly 26 per cent** voter turnout was recorded till **11 AM.**

Statewise polling percentage is:

- In West Bengal, nearly **37** per cent
- Jharkhand, nearly **28** per cent
- Uttar Pradesh, over **27** per cent
- Bihar, nearly **24** per cent
- Jammu and Kashmir, over **23** per cent
- Haryana, over **22** per cent
- Delhi, nearly **22** per cent
- Odisha, over **21** percent

**<><>TRIPTI/ 1138**

**SHUKLA FSP-I 25.05.2024**

**REV PRESIDENT VICE PRESIDENT POLLING**

In the National Capital, President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar, **Delhi Chief Minister Arvind Kejriwal,** were among the prominent faces, who cast their votes in the early hours of polling in the sixth phase of Lok Sabha elections. Senior Congress leaders Sonia

Gandhi, Rahul Gandhi and Priyanka Gandhi and Union Ministers Dr S Jaishankar and Hardeep Puri, Delhi Minister and AAP leader Aatishi, **Chief Election Commissioner Rajeev Kumar** also exercised their franchise at different polling booths in Delhi. Besides, Home Secretary Ajay Bhalla, CPIM leader Brinda Karat, BJP candidate Manoj Tiwari and Congress candidate Udit Raj also cast their votes. Our correspondent reports that inspite of hot weather in the national capital, people have come out to vote in large numbers since morning.

**<><>Suparna/Reporting Team/1141 hrs**

**SHUKLA FSP-1 25/05/2024**

**VP- CEC- VOTING**

Vice President Jagdeep Dhankhar has said that voting is both a responsibility and a power. Taking to reporters in New Delhi after casting his vote, the Vice President said that India is the world's most vibrant, active and effective democracy.

Chief Election Commisisoner Rajiv Kumar has appealed to the voters to participate in the largest festival of democracy. Talking to reporters after casting his vote in Delhi in the sixth phase of polling of Lok Sabha elections,, Mr Kumar said that says adequate arrangements are in place in view of hot weather conditions.

**<><> Anand/1152**

**SHUKLA FSP-I 25.05.2024**

**PM DD INTERVIEW**

Prime Minister Narendra Modi today said elections are a big celebration in democracy and an opportunity to inculcate the values of democracy in the minds of future generations. In an interview to DD News, Mr Modi opined that government or political parties should give an account of their work to the public. He said he regards elections as a kind of campaign to meet the people. He also said that he take any form of criticism very seriously.

<><>Suparna/1122

**BIHAR POLLING**

In Bihar, polling is underway peacefully amid tight security in eight parliamentary constituencies of Vaishali, Gopalganj, Siwan, Maharajganj, Valmiki Nagar, Sheohar, Purvi Champaran and Paschimi Champaran under the sixth phase of Lok Sabha elections. In rural areas, long queues of women and elderly voters being witnessed at several polling booths. People are reaching to polling booths to cast their votes early in the morning to avoid scorching heat and humidity. The election commission is keeping vigil with webcasting facility which has been installed at several polling booths. More than one crore 49 lakh voters of these eight parliamentary constituencies will decide the electoral fate of 86 candidates. In Valmiki Nagar, Purvi Champaran and Paschimi Champaran parliamentary constituencies the border has been sealed along the Indo-Nepal border till the end of the polling. Inter-state border with Uttar Pradesh has also been sealed in Gopalganj and Siwan parliamentary constituencies.

**<><><>**

**CAMPAIGNING**

High-pitch Campaigning continues for seventh and final phase of Lok Sabha elections. Top Political leaders are holding marathon rallies in different parts of the country to garner support in their party's favour. Polling in this phase will be held for 57 Parliamentary Constituencies across seven states and a Union Territory on 1st of June. Prime Minister and Senior BJP leader Narendra Modi will be on a day-long visit to Bihar today. Mr. Modi will address three public meetings in Patna, Rohtas and Buxar districts. On the other hand, wife of Samajwadi Party chief Akhilesh Yadav, Dimple and Congress leader Priyanka Gandhi Vadra will hold a road show in Varanasi.

**SHUKLA : PAWAN FSP-I 25.05.2024**

**INA - PARADE**

An impressive march past by naval cadets marked the Passing Out Parade held at the picturesque Indian Naval Academy at Ezhimala in Kannur district this morning. Chief of Air Staff, Air Chief Marshal V R Chaudhari reviewed the Passing Out Parade and distributed medals to the cadets who excelled in the training programmes.

Addressing the event, Air Chief Marshal V R Chaudhari observed that

with the emergence of new technologies and doctrines, warfare has undergone a radical change. He said defined battle lines and large scale troop movements are things of the past and today a complex environment has emerged, where physical and virtual domains converged. The Air Chief Marshal said future conflicts may not be bound by morality, ethics or rules and urged the cadets to place safety, honour and welfare of the nation first in their professional pursuit.

The cadets passed the Antim Pag, marking the completion of their training. 216 trainees including 34 women and ten trainees from friendly countries passed out from the INA.

**RAJ MOHAN/KOCHI/MAIL/1015**

**SHUKLA FSP-I 25.05.2024**

**IMD-WEATHER**

Severe heatwave conditions continue to grip the North and North West region of India. With a consistent red-orange alert, The India Meteorologicial Department has forecast severe heat wave conditions very likely in most parts of Rajasthan, Punjab, Haryana-Chandigarh, West Uttar Pradesh, Madhya Pradesh and Gujarat till the next two to three days. Yesterday, highest Maximum temperature of 49 degree celsius recorded over Phalodi, West Rajasthan.

Meanwhile, The Depression lies over central Bay of Bengal and is very likely to intensify into a severe cyclonic storm by tonight. The India Meteorologicial Department said that heavy rainfall is likely over Kerala, Andaman and Nicobar Islands, Konkan, Goa and Vidarbha for the next two days. The Weather department has advised fishermen not to venture into central Bay of Bengal till tomorrow and North Bay of Bengal till Monday. Fishermen out at sea are advised to return to the coast.

In the National capital, Heatwave conditions and warm nights are forecast for today. The minimum and maximum temperatures are likely to hover around 31 and 44 degrees Celsius.

ARPITA/1000